హైదరాబాద్ వార్త

చెలరేగుతున్న ఫైనాన్స్ మాఫియా

అధిక వడ్డీతో సామాన్యుల నడ్డీ విరుస్తున్న వైనం

ఎక్కువ వడ్డీ చెల్లించలేక గగ్గోలు పెడుతున్న చిరువ్యాపారులు

మాఫియాపై చర్యలు తీసుకోకపోతే అనర్థాలకు దారితీసే అవకాశం

హైదరాబాద్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : తప్పని పరిస్థితుల్లో వడ్డీకి డబ్బులు తీసుకుంటే వ్యాపారుల నడ్డీ విరుస్తున్నారు. అవసరాలను గుర్తించి వడ్డీ వ్యాపారులు అధిక వడ్డీలు వసూలు చేస్తూ చిరువ్యాపారులను నిలువునా ముంచుతున్నారు. వందకు 3నుండి30 శాతం వసూలు చేస్తున్నారంటే ఏపాటి సంపాదిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇలా నగరంలో వడ్డీవ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా విరజిల్లుతోంది. ఉదయం నుండి సాయంత్రం వరకు కష్టపడి సంపాదించిన డబ్బు ఈవ్యాపారులకు చెల్లించే వడ్డీలకే సరిపోతుందని సామాన్యులు, చిరువ్యాపారులు వాపోతున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని ఎంతోమంది పేదలు బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి జీవిస్తున్నారు. కూరగాయలు,పండ్లు, చిన్నచిన్న టిఫిన్ సెంటర్ నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఏదైనా వ్యాపారం చేయడానికి లోన్‌కోసం బ్యాంకుకు వెళ్తే వారు పెట్టే నిబంధనలు తట్టుకోలేక అప్పటికే డైలీఫైనాన్స్ పేరుతో బస్తీల్లో మాటువేసిన మాఫియా వైపు వెళ్తున్నారు. ప్రజల అవసరాన్ని అసరాగా చేసుకుంటున్న వ్యాపారులు ఇష్టారాజ్యంగా వడ్డీ వసూలు చేస్తున్నారు. నగరంలోని ఎల్‌బినగర్, ఎన్‌టిఆర్ నగర్, మలక్‌పేట్, రాంనగర్, ఇంకా నగరంలోని మార్కెట్లు, వ్యాపార సముదాయాలున్న ప్రాంతాల్లో ఈఅక్రమ వడ్డీ వ్యాపారం జోరుగా సాగుతున్నట్లు తెలుస్తుంది.

వీటికి తోడు అనధికార చిట్టీల నిర్వహణ వల్ల చిరువ్యాపారులు ఉద్యోగులు మోసపోతున్నారు. కొందరు చిట్టీలు వసూలు చేసి తర్వాత జెండా ఎత్తేస్తు న్నారు. గతంలో ఈతరహా సంఘటనలు జరిగినా అధికారులు ఇటువంటి చర్యలు తీసుకోవడం లేదు. అవగాహన కల్పించక పోవడంతో ప్రజలు మోసపోతునే ఉన్నారు. వాస్తవానికి చిట్టీలు నిర్వహించాలనంటే రిజిస్టర్ కార్యాలయంలో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. అయినా స్థానికంగా బస్తీల్లో ఉండే వారిదగ్గర చిట్టీలు వేయడం వారు ఉడాయించిన తర్వాత బాధపడటం ప్రజల వంతవుతుంది.

కానరాని చర్యలు.. ఎవరైనా వడ్డీవ్యాపారులు, చిట్టీ వ్యాపారులు డబ్బులతో ఉడాయించి నప్పుడు స్పందించే అధికారులు అనధికార దందా కోట్లల్లో నడుపుతున్న వ్యాపారులపై ఉక్కుపాదం మోపాల్సి ఉన్న పోలీసులు పట్టించుకోవడం లేదు. వడ్డీవ్యాపారుల్లో అక్కడక్కడ పోలీసులుకూడా ఉన్నట్లు కూడా సమాచారం. ఇప్పటికైనా అధికారులు స్పందించి సామాన్యుల నడ్డీ విరుస్తున్న వడ్డీవ్యాపారులపైచర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అసలుకు మించి వసూళ్లు..

నగరంలోని చిరువ్యాపారుల నుండి మొదలుకొని ఓస్థాయి ఉద్యోగుల వరకు వడ్డీ వ్యాపారులే అప్పులిస్తున్నారు. వారి అవసరాన్ని ఆసరాగా చేసుకొని అధిక వడ్డీ వసూలు చేస్తున్నారు. ఉదాహరణకు నగరంలోని మలక్‌పేట్ చెందిన ఓప్రైవేట్ ఉద్యోగి కూతురు మెడిసిన్ చదువుతోంది. ఆమె కళాశాల ఫీజు కట్టేందుకు డబ్బు అవసరం పడగా తన దగ్గర ఉన్న డబ్బు సరిపోకపోవడంతో ఓవడ్డీ వ్యాపారిని ఆశ్రయించి రూ.2లక్షలు అప్పుగా తీసుకున్నాడు. ఇందుకు వడ్డీ కింద రూ. 20వేలు ముందుగానే తీసుకున్నాడు. తర్వాత ఖాళీ ప్రామిసరి నోటు సంతకం,ఖాళీ చెక్కులు తీసుకున్నాడు. సదరు ఉద్యోగికి నెలజీతం పడగానే అపపుకు సంబధించి నగదు తీసుకొని మిగతా నగదు అతడికి ఇచ్చేవాడు. నెలజీతం కొంచెం ఆలస్యంగా జమ అయితే అందుకు జరిమానా వసూలు చేసేవాడు. రోజురోజుకు వ్యాపారి ఆగడాలు శ్రుతిమించడంతో ఉద్యోగి పోలీసులను ఆశ్రయించే పరిస్థితి ఏర్పడింది. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి.

కమిషనర్ కార్యాలయం అండతో..

రెచ్చిపోతున్న అవినీతి అనకొండ

అవినీతికి కేరాఫ్ కూకట్‌పల్లి ఆర్టీఏ కార్యాలయం ❒ ముడుపులిస్తేనే పనులు

ఆర్టీఎ నిబంధనల ప్రకారం వాహనాలకు ప్రతి సంవత్సరం ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తీసుకోవాల్సి ఉంటుంది. అయితే అమ్మామ్యాలకు అలవాటుపడిన అక్రమార్కులు విద్యాసంస్థలతోపాటు వివిధ వాహనాలకు ఫిట్‌నెస్ లేకున్నా ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఫిట్‌నెస్ కొరకు వచ్చే వాహనాలు ప్రభుత్వానికి చెల్లించాల్సిన రుసుము కంటే అక్రమార్కులకు అమ్మామ్యాల రూపంలో ముట్టచెప్పాల్సిన ముడుపులే మూడు రెట్లు అధికంగా ఉంటుంది.

ఓ అధికారి చెప్పినంత లంచం ఇస్తేనే కూకట్‌పల్లి ఆర్టీఏ కార్యాలయంలో పనులు జరుగుతాయి. పైసలివ్వనిదే పనులు జరుగవు, పైలు ముందుకు కదలదు. లేకుంటే ఏవోవో కొర్రీలు పెట్టి పనులు చేయకుండా పెండింగ్‌లో పెడుతారని పలువురు ఆరోపిస్తున్నారు.

బాలానగర్ జోన్ ప్రతినిధి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: రవాణా శాఖ కమిషనర్ కార్యాలయం ఉన్నతాధికారుల అండదండలతో కూకట్‌పల్లి ఆర్టీఏ కార్యాలయంలో కీలక బాధ్యతల్ని నిర్వహిస్తోన్న ఓ అధికారి అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారారు. ఈ కార్యాలయంలో రోజు రోజుకు అవినీతి పెరిగిపోతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ఒక్క మాటలో చెప్పాలంటే కార్యాలయంలో అధికారి అవినీతి రాజ్యం నడుస్తోంది. ఆయన అక్రమాలతో రూ.కోట్లలో అక్రమాస్తులు కూడబెట్టినట్లు గుస గుసలు వినిపిస్తున్నాయి. సదరు అదికారి అండతో ఈ కార్యాలయంలో దళారులు రెచ్చిపోతున్నారు. లైసెన్స్ ఇతర పనుల కోసం నేరుగా కార్యాలయానికి వెళితే అష్టకష్టాలు పడాల్సిందే. అదే బ్రోకర్లకు కొంత మొత్తం చెల్లిస్తే రాచమర్యాలదతో పనులు పూర్తవుతాయి. దీంతో ఎక్కువ మంది వినియోగదారులు బ్రోకర్లనే ఆశ్రయిస్తున్నారు. దళారులను కలిసి ఏ పనికి ఎంత డబ్బులో వారికి సమర్పించుకుంటే పనులు నిరాటంకంగా జరిగిపోతాయి. కార్యాలయంలో తామే స్వయంగా పనులు చేసుకోవాలంటే పగలే చుక్కలు కనిపిస్తాయి. డ్రైవింగ్ లైసెన్స్‌లు, వాహన రిజిస్ట్రేషన్లు, వాహన ఫిట్‌నెస్, ఇతర ఎన్నో రకాల పనులు జరుగుతుంటాయి. లైసెన్స్‌ల జారీ ప్రక్రియ మొదలుకుని వాహనాల ఫిట్‌నెస్, నూతన వాహనాల రిజిస్ట్రేషన్లు చేయించడం వరకూ ప్రతి పనికి ముడుపులు ముట్టచెప్పాల్సిందేనన్న విషయం బహిరం రహస్యం. అధికారి, సిబ్బంది, దళారులు కుమ్మక్కై అడ్డగోలుగా దోచుకుంటున్నారు.. ఏజెంట్లను కలిసి ఏ పనికి ఎన్ని డబ్బులో వారికి సమర్పించుకకుంటే పనులు నిరాటంకంగా జరిగిపోతాయి. వారి ద్వారా వెళితే త్వరగా పనులు పూర్తవుతుండడంతో ప్రజలంతా వారిని ఆశ్రయిస్తున్నారు.

రవాణా కార్యాలయంలో తామే స్వయంగా పనులు చేసుకోవాలంటే నియమ నిబంధనలు పూర్తిచేయాలంటే చుక్కలు కనిపిస్తాయి. ఇక్కడ ఏ పని కావాలన్న మొదట దళారులను ఆశ్రయించాల్సిందే పొరపాటున ఎవరైనా నేరుగా అధికారి వద్దకు వెళ్తే ఆ పని అంతే సంగతి. దీంతో ఏజెంట్లను పట్టుకుని డబ్బులు ఇస్తే అన్ని పను లు పూర్తయి ఇంటి వద్దకే దృవీకరణ పత్రాలు వస్తాయి. దీనితో విద్యావంతులై ఉండి అన్ని నిబంధనలు తెలిసిన వారు కూడా త్వరగా పనులు పూర్తి కావాలనే ఉద్దేశంతో ఏజెంట్లను ఆశ్రయిస్తున్నారు.. వాటిలో తాము కొంత తీసుకుని కొంత అధికారి, సిబ్బందికి ముట్టచెప్పి పనులు చక్క పెడుతున్నారు. దీనితో ఆర్టీఏ కార్యాలయమంటేనే అవినీతిమయంగా పేరు తెచ్చుకుంది. రవాణ కార్యాలయంలో పనుల కోసం వచ్చే వారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ఇతర ప్రైవేట్ ఉద్యోగులు, విద్యార్థులు, లైసెన్స్ పొందాలంటే తెల్లారితే ఇక్కడ దర్శనమిచ్చేది దళారులే. లైసెన్స్ కోసం వచ్చినా, రిజిస్ట్రేషన్ కోసం వచ్చినా వారితో రేటు ఫిక్స్ చేసుకోవాల్సిందే. అటువైపు అధికారులు కన్నెత్తి చూడరు. నిబంధనలు ఇక్కడ పట్టవు. రూల్స్ మాట్లాడితే పని అంతే. చెప్పులరిగేలా తిరుగాల్సిందే.

గొప్ప సంఘ సేవకుడు ఏఎల్ మల్లయ్య

హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ మంత్రి ఈటెల రాజేందర్ ముగిసిన ఏఎల్ మల్లయ్య అంత్యక్రియలు

ఏ.ఎల్ మల్లయ్య కు నివాళులర్పిస్తున్న బండారు దత్తాత్రేయ, ఈటెల రాజేందర్

ధర్నా చౌక్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త: గొప్ప సంఘ సేవకుడు, సమాజ హితం కోసం అహర్నిశలూ కృషి చేసిన మంచి మనిషి ఏఎల్ మల్లయ్య అని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ మంత్రి ఈటెల రాజేందర్ తదితర ప్రముఖులు కొనియాడారు. ఆదివారం ఉదయం కవాడిగూడలోని ఏఎల్ మల్లయ్య నివాసంలో వారు మల్లయ్య భౌతికకాయనికి నివాళుల ర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. ఈ సందర్భంగా వారు మల్లయ్య చేసిన సేవలను కొనియాడారు. రాజకీయాలకు అతీతంగా అందరితో కలసి మెలసి ఉండే మల్లయ్య మృతి సమాజానికే తీరని లోటని అన్నారు. శనివారం గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏ.ఎల్.మల్లయ్య హఠాత్తుగా గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసినదే. ఆదివారం మధ్యాహ్నం బన్సీలాల్ పేట స్మశాన వాటికలో ఆయన కుటుంబ సభ్యులు ఏ.ఎల్.మల్లయ్య అంత్యక్రియలు పూర్తి చేశారు. అలాగే మల్లయ్య భౌతిక కాయంపై కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి పుష్పగుచ్ఛాలు ఉంచి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లయ్య అకాల మరణంకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. మల్లయ్య భౌతికకాయను సందర్శించి నివాళులు అర్పించిన వారిలో రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటి స్పీకర్ టి.పద్మారావు, ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్, ముఠా గోపాల్, మేడ్చల్ జిల్లా పరిషత్ వైస్-ఛైర్మన్ పూస వెంకటేష్, బిసి కమిషన్ సభ్యుడు కిషోర్‌గౌడ్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కాంగ్రెస్ నేత చెరుకు సుధాకర్, గంగపుత్ర సంఘం నాయకులు దీటి మల్లయ్య, ఎం.శంకర్ తదితరులు ఉన్నారు.

ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

పాతబస్తీలో వైభవంగా హరేక్రిష్ణ సంకీర్తన ఊరేగింపు

చార్మినార్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : పాతబస్తీలో ఆదివారం హైదరాబాద్ హరే క్రిష్ణ నామ్ సంకీర్తన కమిటి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా శ్రీ హరేక్రిష్ణ నామ్ సంకీర్తన ఊరేగింపు జరిగింది.సిటీ కళాశాల సమీపంలోని కుడా స్టేడియం నుంచి ప్రారంభమైన ఊరే గింపు ఘాన్సీ బజార్, చేలాపుర,కోకరివాడి,షక్కర్‌కోట,గుల్జారాహౌస్, చార్‌కమాన్, మామాజుమ్లా పాతక్ ప్రాంతాలు మీదుగా కొన సాగిన ఊరేగింపు తిరిగి కుడా స్టేడియంకు చేరుకుంది. వందలాది మంది భక్తులు ఊరేగింపులో పాల్గొని హరే రామ, హరే క్రిష్ణ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కమిటి ప్రతినిధి దీపాంకర్ పాల్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం అత్యంత వైభవంగా హరేక్రిష్ణ నామ్ సంకీర్తన ఊరేగింపును నిర్వహిస్తున్నామని తెలిపారు. కాగా చార్మినార్ ఎసిపి రుద్రభాస్కర్, చార్మినార్ ఇన్‌స్పెక్టర్ గురునాయుడు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. కుడా స్టేడియం వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

అవినీతి రహిత పరిపాలన బిజెపితోనే సాధ్యం : మర్రిశశీధర్ రెడ్డి

మాట్లాడుతున్న బిజేపీ నాయకులు మర్రి శశిధర్ రెడ్డి

మెట్టుగూడ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: అవినీతి రహిత పరిపాలన కేవలం బిజేపీతోనే సాధ్యమౌతుందని బిజేపీ నాయకులు మర్రిశశీధర్ రెడ్డి పేర్కొన్నారు. మెట్టుగూడ డివిజన్ పరిధిలోని విజపురి కాలనీలో శక్తి కేంద్రం ఇంచార్జి అర్కట్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజా గోస బిజేపీ భరోసా స్ట్రీట్ కార్నర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సనత్‌నగర్ మాజీ ఎమ్మెల్యే మర్రిశశీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. సమస్యల పరిష్కారానికి నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. కంటెస్టెడ్ కార్పోరేటర్, జిల్లా అధికార ప్రతినిధి శారద మల్లేష్ మాట్లాడుతూ అన్ని విధాలుగా ప్రజలను మోసం చేస్తూ పబ్బంగడుపుతున్న టీఆర్ఎస్ ప్రభూత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. బీజేపీకి ఆధరణ ప్రతి రోజు పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ఇంచార్జి నాగేందర్ రావు, పోలింగ్ బూత్ అధ్యక్షులు పవన్‌కుమార్, శేఖర్, ఓంప్రకాష్, రుషికేష్, శంకర్ దాస్, నరేందర్‌తులసీ, మల్లికంటి వీరన్న పాల్గొన్నారు.

జల్సాలకు అలవాటు పడి చోరీలు

30 కేసుల్లో నిందితుడి అరెస్టు

నిందితుడు ఎల్లారెడ్డి

ఉప్పల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న పాత నేరస్థుడిని ఉప్పల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. క్రైం సిఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్ శ్రీనగర్‌కాలనీలో నివసించే మరిపల్లి ఎల్లారెడ్డి అలియాస్ వేణు (24) పెయింటింగ్ వర్క్ చేసి జీవనం సాగిస్తున్నాడు. అయితే జల్సాలకు అలవాటు పడి గత కొద్ది రోజులుగా చోరీలకు పాల్పడుతున్నాడు. ఇదే క్రమంలో కరీంనగర్, వరంగల్, హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధిలో సుమారు 30 చోరీ కేసులలో నిందితుడిగా ఉన్నాడని తెలిపారు. ఇదే క్రమంలో ఉప్పల్ బీరప్పగడ్డలో వైష్ణవి అనే మహిళ ఇంటికి తాళం వేసి వెళ్లగా తాళం పగులగొట్టి చోరీ చేసి పరారీ అయినట్లు తెలిపారు. నిందితుడిని చివరిసారిగా యాదగిరిగుట్ట పోలీస్చులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారని, గత జనవరి 12వ తేదిన విడుదలైన తర్వాత ఉప్పల్ శ్రీనగర్‌కాలనీలో ఉంటూ జల్సాల కోసం చోరీలు చేస్తున్నట్లు తెలిపారు. తాళం వేసి ఇళ్లను టార్గెట్ చేసుకుని ఇనుప రాడ్‌తో తాళాలు పగులగొట్టి చోరీలు చేసి తప్పించుకుని తిరుగుతున్నాడని తెలిపారు. నిందితుడిపై ఉప్పల్‌లో మూడు కేసులు ఉన్నాయని, అతని వద్ద నుంచి రూ.62 గ్రాముల బంగారం, 20 తులాల వెండి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటి విలువ సుమారు రూ.మూడున్నర లక్షలు ఉంటుందని తెలిపారు. ఆదివారం ఉప్పల్ చౌరస్తాలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా పట్టుకుని ప్రశ్నించగా చోరీల విషయం వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. రాచకొండ సిపి దేవేంద్రసింగ్ చౌహాన్, జాయింట్ కమిషనర్ సత్యనారాయణ, డిసిపి డి.జానకి, ఎసిపి నరేష్‌రెడ్డి ఉప్పల్ పోలీసులను అభినందించారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కంటోన్మెంట్‌లో ఇంటింటికి టిడిపి ప్రచారం : ముప్పిడిగోపాల్

టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని నుంచి సభ్యత్వ బుక్కులను తీసుకుంటున్న ముప్పిడిగోపాల్ తదితరులు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీని మరింత పటిష్టం చేసేందుకు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు శ్రీకారం చుడుతామని టిడిపి సీనియర్ నాయకుడు ముప్పిడిగోపాల్ తెలిపారు. జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ల ఆదేశాల మేరకు కంటోన్మెంట్‌లో టిడిపి కార్యక్రమాన్ని చేపట్టడంతో పాటు పార్టీని మరింత పటిష్టం చేస్తామన్నారు. అదే విధంగా ఏప్రిల్ 30న జరిగే బోర్డు ఎన్నికల్లో ఇంటింటి బోర్డు ఎన్నికల్లో అన్ని వార్డుల నుంచి టిడిపి ఎన్నికల బరిలో నిలిచి విజయం సాధిస్తామని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.గౌరి శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో అంబర్‌పేటలో గులాబి జెండాదే విజయం

ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి కార్యకర్తలు

హైదరాబాద్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అంబర్‌పేటలో మరోసారి గులాబి జెండాదే విజయమని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. ఆదివారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సమక్షంలో పలువురు బిజెపి నేతలు బిఆర్ఎస్‌లో చేరారు. అంబర్‌పేట నియోజకవర్గంలోని బాగ్‌అంబర్‌పేట, గోల్నాక డివిజన్లకు చెందిన సుమారు 500 మంది బిజెపి నాయకులు, కార్యకర్తలు గోల్నాకలోని ఎకె ప్లాజాలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబి కండువాలతో సత్కరించి, వారికి పార్టీ సభ్యత్వం కల్పించారు.ఈ సందర్భంగా కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ అంబర్‌పేటలో తాను ఎమ్మెల్యే అయ్యాక చేపట్టిన అభివృద్ధిని చూసి వివిధ పార్టీలకు చెందిన నాయకులు స్వచ్ఛందంగా బిఆర్ఎస్‌లోకి వచ్చేందుకు ముందుకు వస్తున్నారని చెప్పారు. పార్టీ కోసం క్రమశిక్షణతో పనిచేసేవారికి మంచి భవిష్యత్తు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనికులకు ఉద్యోగాలలో రిజర్వేషన్లు అమలు చేయాలి

సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం వీడాలి

మాజీ మంత్రి ఈటెల రాజేందర్ డిమాండ్

ధర్నాకు మద్దతు తెలుపుతున్న ఈటెల రాజేందర్, డీకే అరుణ

ధర్నాచౌక్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త: ఇతర రాష్ట్రాలలో మాజీ సైనికులకు అమలు చేస్తున్న రిజర్వేషన్లు తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలు చేయాలని మాజీ మంత్రి ఈటెల రాజేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల గోస పేరుతో తెలంగాణ రాష్ట్ర 33 జిల్లాల మాజీ సైనికుల సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు ముఖ్య అతిథులుగా ఈటెల రాజేందర్‌తో పాటు బీజేపీ నేత మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీ.కే.అరుణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమ శిక్షణ గల సైనికులు ధర్నా చేయాల్సిన పరిస్థితి తెలంగాణ ప్రభుత్వం కల్పించిందని, ఇప్పటికైనా ప్రభుత్వం మాజీ సైనికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. కేసీఆర్ మాటలు చెప్పటంలో గొప్పగా చెబుతారు కానీ అవి ఆచరణలో మాత్రం అమలుకు నోచుకోవని అన్నారు. జైజవాన్, జైకిసాన్ అన్న నినాదం కేవలం మాటలకే పరిమితం అయిందని, తెలంగాణ రాష్ట్రంలో మంత్రులు నిర్ణయాలు తీసుకోవటం లేదని ఆరోపించారు. దేశం కోసం ప్రాణాలు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్న వారు, మంచి విలువలతో జీవించే వారు మాజీ సైనికులని, అటువంటి వారికి పోలీస్ ఎంపికలో, టీఎస్‌పిఎస్‌సీలో రిజర్వేషన్లు అమలుచేయాలని, క్యాంటిన్‌లో గతంలో ఉన్న ధరలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఆరుగురు సభ్యులతో ఉన్న సైనిక వెల్ఫేర్‌బోర్డ్ ముఖ్యమంత్రి గారికి భజన బోర్డుగా మారిందని విమర్శించారు. బీజేపీ దేశ ప్రజల విశ్వాసం పొందిందని, తెలంగాణ ప్రజలు ఆశీర్వదించి అధికారం ఇస్తే మాజీ సైనికుల డిమాండ్స్ అన్నీ నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ నిరసన దీక్షలో తెలంగాణ రాష్ట్ర మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు శాతిరి గంగరాజు, మహబూనగర్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి అధ్యక్షులు మురళికృష్ణ, తెలంగాణ మాజీ సైనిక్ అధ్యక్షులు కే.శ్యాంకుమార్, వివిధ జిల్లాల నుండి తరలి వచ్చిన మాజీ సైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మదర్‌సా పిల్లల సంక్షేమం కోసం కృషి

తార్నాక, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: నాచారం మదర్‌సా పిల్లల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే భేతిసుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. నాచారంలోని మదర్‌సా సఫతుల్ ముస్లీమిన్ వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి బాల్యంలోనే ఖురాన్ చదివి పూర్తి చేసిన పలువురి పిల్లలను అభినందించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న మదర్‌సా పిల్లలకు ఎలాంటి సమస్యలున్నాతాను పరిష్కరిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా 84 మంది ఖురాన్ చదివిన పిల్లలను వారు ఘనంగా సత్కరించారు.

కూచిపూడి సంప్రదాయ నాట్యం శాస్త్రీయమైంది

ప్రఖ్యాత నాట్యగురువు పసుమర్తి శేషుబాబు

గురువులను సత్కరిస్తున్న కూచిపూడి పసుమర్తి శేషుబాబు, రవళి రమేశ్ తదితరులు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: నృత్యం, అందుకు అనుగుణంగా శాస్త్రబద్ధంగా ఉండాలని ప్రముఖ నాట్యగురువు, యక్షగాన కంఠీరవ పసుమర్తి శేషుబాబు అన్నారు. ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళానందాబ్బారావు కళావేదికలో నాట్యప్రవీణ రవళి రమేశ్‌బాబు గత 30 సంవత్సరాలుగా నృత్యంలో ఉత్తమ శిక్షణ ఇస్తున్న గురువులలో ఒకరిని సత్కరించే కార్యక్రమం, ప్రఖ్యాత ఆంధ్ర నాట్య గురువు డాక్టర్ నటరాజ రామకృష్ణ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకుని అకాడమి నిర్వహణలో జరిగింది. ఈ కార్యక్రమంలో రవళి రమేష్ స్వీయ దర్శకత్వంలో 'గంగాగౌరి సంవాదం' నృత్యరూపంలోని కొంతభాగంను నర్తకులు మనోహరంగా నర్తించారు. అంతకుముందు శేషుబాబు మాట్లాడుతూ నటరాజ రామకృష్ణ తొలుత కూచిపూడి నాట్యంలో ప్రతిభ గడించి ఆంధ్రనాట్యం, కాకతీయుల సంప్రదాయ నాట్యం పేరిణిని పరిష్కృతం చేశారని వివరించారు. కేంద్ర సాహిత్యఅకాడమి అవార్డుగ్రహీత దాసరి వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సామాజికవేత్త హనుమంతరావు, మాస్టర్జీ, నటులు శ్రీనివాసరావు కొమరవోలు పాల్గొనగా రవళి రమేశ్ స్వాగతం పలికారు.

కర్ణాటక సంగీతానికి నేడు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: కర్ణాటక సంగీతానికి నేడు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిందని ప్రముఖ సంగీత గురువు మంజుల కోనేరు అన్నారు. యువత, బాలలు సంగీతం నేర్చుకునేందుకు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాదీక్షితులు కళావేదికపై రాగాకృతి ఫైన్‌ఆర్ట్స్ నిర్వహణలో వాగ్గేయకారుడు త్యాగరాజస్వామి 176వ ఆరాధనోత్సవం గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది.

ధరణి వాస శతకం, సాయినాథ శతకం పుస్తకాల ఆవిష్కరణ

పుస్తకాలను ఆవిష్కరిస్తున్న కసిరెడ్డి వెంకట్‌రెడ్డి

సైఫాబాద్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలుగు భాషా చైతన్య సమితి ఆధ్వర్యంలో మండల గురునాథం రచించిన 'ధరణి వాస శతకం', ఎల్లికంటి జ్ఞానప్రసూన శర్మ రచించిన 'సాయినాథ శతకం' (పద్య ప్రసూనాలు) పుస్తకాలను ఆదివారం రవీంద్రభారతిలో ఉస్మానియా విశ్వవిద్యాలయం పూర్వాచార్యులు కసిరెడ్డి వెంకట్‌రెడ్డి అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవులు ఆదర్శంగా ఉండాలని ప్రజల అవసరాలకు అనుగుణంగా కవిత్వం రాయాలని సూచించారు. కవికి ఎంతో శక్తిగల అవకాశం ఉందని మానసిక వికాసంలోకి కవి వెళ్ళి మంచి కవితలు రాయాలని కోరారు. గురునాథం తన తల్లిని, గురువును అదర్శంగా తీసుకుని తన కవిత్వాన్ని అద్భుతంగా రచించారని కొనియాడారు. ధరణి అంటే భూమని ఆ భూమి చక్కగా ఆయన వర్ణించారని తెలిపారు. ప్రసూనశర్మ భక్తి ప్రభోదలతో చాలా అద్భుతంగా పద్యాలను రచించారని, అధ్యాత్మిక పరమైన అంశాలను ఆమె ఈ పుస్తకంలో పొందుపరచడం జరిగిందన్నారు. ఈ సభకు దోరవేటి చెన్నయ్య అధ్యక్షత వహించగా సభలో డా.డి.చంద్రశేఖర్‌రెడ్డి, డా.ఏనుగు నర్సింహారెడ్డి, చింతకుంట జగదీశ్, శానిమోని నర్సింహులు, గోపాల్‌జీ, బాలసరస్వతి, కోరెంక యాదయ్య, బసవోజు సుధాకరాచారి, చైతన్య సమితి వ్యవస్థాపకుడు బడేసాబ్, రచయితలు గురునాథం, జ్ఞానప్రసూనశర్మ తదితరులు పాల్గొన్నారు.

బిజెపికి రాజీనామా చేసిన సదాకేశవ రెడ్డి

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సదాకేశవ రెడ్డి

కంటోన్మెంట్,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు సదాకేశవ రెడ్డి బిజెపి పార్టీకి రాజీనామా చేసి కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉంటానని తెలిపారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కేశవ రెడ్డి మాట్లాడుతూ 18 నెలల క్రితం ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరడం జరిగిందన్నారు. కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల్లో పార్టీ గుర్తులు లేకుండా ఇండిపెండెంట్ గుర్తులతో ఎన్నికలు జరుగుతాయన్నారు. 2006 నుంచి కంటోన్మెంట్ ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. తాను చేసిన సేవలను గుర్తించి 2015లో జరిగిన బోర్డు ఎన్నికల్లో బారీ మెజార్టీతో 2వ వార్డు ప్రజలు గెలిపించారన్నారు. బోర్డు ఉపాధ్యక్షునిగా పనిచేసి వంద కోట్ల రూపాయల వ్యయంతో రోడ్లు,డ్రైనేజీ, మంచినీరు వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. వచ్చే బోర్డు ఎన్నికల్లో 2వ వార్డు నుంచి తన భార్య, 3వ వార్డు నుంచి తాను ఎన్నికలో బరిలో నిలిచి విజయం సాధిస్తామని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డుకు చెందిన నాయకులు అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సాయన్న సేవలు మరువలేనివి : జయప్రకాశ్

బొల్లారంలో ఎమ్మెల్యే సాయన్నకు నివాళులర్పిస్తున్న జయప్రకాశ్ తదితరులు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సాయన్న చేసిన సేవలు మరువలేనివని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జయప్రకాశ్ తెలిపారు. ఆదివారం బొల్లారంలో ఎమ్మెల్యే సాయన్న సంతాప సభలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జయప్రకాశ్ ఆధ్వర్యంలో సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఎమ్మెల్యే సాయన్న సేవలు మరువలేనివి : టీ.ఎన్.శ్రీనివాస్

కంటోన్మెంట్ నియోజకవర్గం ప్రజలకు, అభివృద్ధికి అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇప్పించిన ఘనత ఎమ్మెల్యే సాయన్నకే దక్కిందని బోయిన్‌పల్లి మార్కెట్ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్ తెలిపారు. బిఆర్ఎస్ నేత సదానంద్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం మారేడ్‌పల్లిలోని డబుల్‌బెడ్‌రూమ్ కాలనీ వద్ద ఏర్పాటు చేసిన సంతాప సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు సురవి శ్యామ్ సుందర్ రెడ్డి, రాజు, శిరీస్, సాయికుమార్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ఏ.ఎల్.హరి, వాజీద్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక్‌నగర్ డివిజన్‌లో స్ట్రీట్ కార్నర్ సమావేశం

నేరేడ్‌మెట్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: బీజెపి పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్ట్రీట్ కార్నర్ సమావేశం ఆదివారం వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని వినాయక్‌నగర్‌లో శక్తి కేంద్రం ఇన్‌చార్జి, బీజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొమ్మతి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి మోసం చేస్తుందని తెలిపారు. ప్రాజెక్టుల పేరుమీద ఎన్నో వేల కోట్లు దోచుకుంటున్నారని తెలిపారు. తెలంగాణలో ఎంతో మంది నిరుద్యోగులు ఉన్నారని వారికి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు విడుదల చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజెపి నాయకులు గౌలికర్ ఆనంద్, మంగేష్, మణిరత్నం, సంతోష్, శంకర్‌గౌడ్, సంతోష్ చారి, రాము, అజయ్, అనిల్, సర్వేష్ యాదవ్, మహిళా నాయకురాళ్ళు అంజలి, మహేస్, సంతోష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులపై కూడా ఉంది

చంద్రాగార్డెన్‌లో జెనెక్స్ పాఠశాల వార్షికోత్సవంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థినులు

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులపై కూడా ఉందని కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ అన్నారు. గాయత్రి నగర్‌లోని జెనెక్స్ స్కూల్ 5వ వార్షికోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతికా కార్యక్రమాలు నాటికలు పాటలతో అలరించారు. విద్యార్థులకు పాఠశాలలో ఆటల పోటీలు క్విజ్ కాంపిటీషన్, నిర్వహించగా వాటిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కార్పొరేటర్ బహుమతులను ప్రశంస పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పటికపుడు క్రమశిక్షణలతో కూడిన విద్యను అభ్యసించడంతో పాటు ప్రస్తుత తరుణంలో కొత్త తరహాలో మేదాశక్తిని పెంపొందించుకునే విదంగా ఈపోటీ ప్రపంచంతో పోటీ పడే విధంగా ఎంతో విజ్ఞానంతో ముందుకు వెళ్ళాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ బి.శ్రీలత, సియివో బి.జితేందర్, మానేజింగ్ డైరెక్టర్ మల్లిఖార్జున్, తదితరులు పాల్గొన్నారు.

యాదవుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి : ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి


మల్లేష్ యాదవ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి

నాచారం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: యాదవుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. కొమురవెల్లి మల్లన్న దేవాలయ పాలక మండలి సభ్యులుగా నియమించబడిని ఎర్రగొళ్ల మల్లేష్ యాదవ్‌కు ఆత్మీయవ సన్మాన కార్యక్రమానికి ఆదివారం నాచారంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ ఎర్రగొల్ల మల్లేష్ యాదవ్ కొమురెల్లి మల్లన్న పాలకమండలి సభ్యులుగా నియమించేందుకు బీఆర్ఎస్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి చేసిన కృషి గొప్పదని ఆయన నియామకం గురించి మంత్రి హరీష్ రావు తనకు ఫోన్ చేసి అడిగారని తాను మల్లేష్ యాదవ్‌కు ఇవ్వమని చెప్పడం జరిగిందన్నారు.బిఎల్ఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే మల్లేష్ యాదవ్ పాలకమండలి సభ్యులుగా నియమించబడటం సంతోషం అన్నారు. బిఎల్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజక వర్గంలో ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిజన్ శేఖర్, అల్లాడి కృష్ణ, బాలయ్య యాదవ్, సర్వసత్తయ్య యాదవ్, విఠల్ యాదవ్, బిక్షపతి యాదవ్, శ్రీశైలం యాదవ్, సంపత్, జనార్ధన్, నరసింహ్మ యాదవ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

వైద్యం ఖరీదైన వ్యవహారంగా మారుతోంది

డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

ఉచిత ఈఎన్‌టీ వైద్య శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్తః నిరుపేదలకు వైద్య సదుపాయాలను కల్పించేందుకు నిత్యం కృషి చేస్తున్నామని డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ అన్నారు. సీతాఫల్ మండిలోని క్యాంపు కర్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత ఈఎన్‌టీ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం ఖరీదైన వ్యవహారంగా మారిన నేపద్యంలో పేదలకు సైతం వైద్య సేవలు ఉచితంగా అందించేందుకు కృషి చేస్తున్నా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు సామలహేమ, కందిశైలజ, సుంకు రాంచందర్ ఇతర నేతలు పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్లు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలి

సికింద్రాబాద్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్తః నగరంలో గత కొంత కాలంగా ఆటో డ్రైవర్‌ల జీవణ ప్రమాణాలు సన్నగిల్లుతున్నాయని ఏఐటీయూసీ ఆటోయూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహ్మద్ ఉమర్‌ఖాన్ అన్నారు. సికింద్రాబాద్ రేతి ఫైల్ బస్టాండ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఆటోస్టాండ్‌ను ప్రారంభించారు. 50 మంది ఆటోడ్రైవర్‌లు ఆటోయూనియన్‌లో సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యాక్రమంలో ఆయన మాట్లాడుతూ నగరంలో కొన్ని కొత్తకొత్త రవాణ సేవలు అందుబాటులోకి వస్తుండడంతో ఆటో డ్రైవర్‌లు ఇబ్బందులు పడాల్సి వస్తోందని అన్నారు. ఆటో డ్రైవర్‌లు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంలో దృష్టిసారించి ప్రయాణికుల మన్ననలు పొందాలని కోరారు. ఈ కార్యాక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి బి. వెంకటేశం, మల్లేష్, లతీఫ్, హరిదర్శన్, లక్ష్మణ్, ఆంజనేయులు, హనుమంతరావు, సంతోష్, అజయ్, ఇర్‌ఫాన్, జితేందర్, లక్ష్మణ్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: దేవాలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. అడిక్‌మెట్ డివిజన్‌లోని వీరబ్రహ్మేంద్రస్వామి మందిర యాగశాల పునర్‌నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం జరిగింది. ముఖ్యఅతిథిగా ముఠాగోపాల్ హాజరై ఆలయంలో హోమం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువనేత ముఠాజైసింహా, డివిజన్ కార్యదర్శి సురేందర్, రమేశ్, శ్యామల, అనురాధ, శ్యామ్‌సుందర్ చిట్టి, కొండపల్లి మాదవ్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో ప్రధానమంత్రి మోదీ మన్‌కీబాత్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: ప్రధాన మంత్రి ఆదివానం తన రేడియో కార్యక్రమం 'మన్‌కీ బాత్' దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించే కార్యక్రమాన్ని ఆదివారం గాంధీనగర్ డివిజన్‌లోని గిరినగర్ బస్తీలో స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్‌తో కలిసి స్థానికులు విన్నారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయ్ కుమార్, డివిజన్ బిజెపి అధ్యక్షుడు రత్నాసాయిచంద్, స్థానిక నేతలు శ్రీకాంత్, ఉమేశ్, మహమూద్, సాయి కుమార్, తరుణ్‌యాదవ్, రాజు, హనుమంతు, విజయలక్ష్మి, తులసి తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్

కార్యక్రమంలో పాల్గొన్న గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్

చిక్కడపల్లి,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్ కోరారు. పేదలకు ఎక్కడైతే ఆరోగ్యసేవలు అందవో ఆ ప్రాంతంలో వైద్యసేవలను అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివారం గాంధీనగర్‌లోని జనప్రియ అబోడ్స్ అపార్ట్‌మెంట్‌లో షెనాయి హాస్పిటల్ ప్రతినిధి సురజ్ ఉత్తమ్, ఎం.మశ్చేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యులు డాక్టర్ పద్మశ్రీధర్, డాక్టర్ సుఖ్వింధర్ బింద్రా, డాక్టర్ యోషిత, డాక్టర్ నేహా పాల్గొని వైద్య పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందించి వైద్య సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం నగర పూర్వ అధ్యక్షుడు ఎ.పావనీ వినయ్‌కుమార్, మురళీ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంఘ సేవకులు వెంకటేష్‌గౌడ్ జన్మదిన వేడుకలు

జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులతో మాట్లాడుతున్న వెంకటేష్‌గౌడ్

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి26 ప్రభాతవార్త: సామాజిక కార్యకర్త, సంఘ సేవకులు, ఎంవీఆర్ గ్రూపు చైర్మన్ మూల వెంకటేష్‌గౌడ్ జన్మ దినం సందర్భంగా ఆదివారం అభిమానులు, శ్రేయోభిలాషులు గచ్చిబౌలిలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుక లకు రాజకీయ నాయకులు, సంఘ సేవకులు ఇతర రంగాల ప్రముఖులు వెంకటేష్‌గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ వెంకటేష్‌గౌడ్ చేసిన సేవలను కొనియాడుతూ అభినందనలు తెలియజేశారు.

సాయి బాలాజి టౌన్ షిప్ ఫేజ్-2 సంక్షేమ సంఘం ఎన్నిక

కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులు

సైదాబాద్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: అల్మాస్‌గూడ శ్రీ సాయి బాలాజి టౌన్ షిప్ ఫేజ్-2 సంక్షేమ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా బీరం మధుకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొత్తపల్లి ముకుందరెడ్డి, ఉపాధ్యక్షులుగా వి.సుకన్య, కోశాధికారిగా జి.రవీ ందర్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ సాయి బాలాజి టౌన్ షిప్ ఫేజ్-2లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

రెడ్డి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా వెంకటరెడ్డి

సాగర్ రింగు రోడ్డు సమీపంలోని రెడ్డి కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొండ వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుత్త శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కోమటిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, జి.నర్సిరెడ్డి, కోశాధికారిగా కె.అంజిరెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా కె.గోపాల్‌రెడ్డి, ఎల్.నారాయణరెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వెంకటరెడ్డి మాట్లాడుతూ రెడ్డి కాలనీలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కె.రాజిరెడ్డి, దామోదర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌గుప్తా, రమేష్, అశోక్‌గౌడ్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గుడ్ మార్నింగ్ హయత్‌నగర్ ద్వారా సమస్యలు

తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం

సమస్యలు తెలుసుకుంటున్న శ్రీధర్‌గౌడ్

హయత్‌నగర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: కాలనీల సమస్యలను ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని బీఆర్ఎస్ హయత్‌నగర్ డివిజన్ కమిటీ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్ గౌడ్ అన్నారు. గుడి మార్నింగ్ హయత్‌నగర్ కార్యాక్రమం ద్వారా కాలనీలలో పర్యటించి పెండింగ్ సమస్యలను తెలుసుకుని అధికారులు, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడంలో భాగంగా ఆదివారం శ్రీధర్‌గౌడ్ దుర్గానగర్ కాలనీలో పర్యటించారు. ఈసందర్భంగా కాలనీలో భూగర్భ డ్రైనేజీ సమస్యతో పాటు తాగునీటి పైప్‌లైన్ పనులు అసంపూర్తిగా ఉన్నాయని, విద్యుత్ స్థంభాలు సైతం అవసరం ఉన్నాయని కాలనీవాసులు వివరించారు. సమస్యలను ఎమ్మెల్యేకు వివరించి సాధ్యమయినంత త్వరగా పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు పారంద రమేష్, డ్యాగల రాకేష్‌కుమార్, కాలనీ ప్రతినిధులు శ్రీనివాస్, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉప్పల్ ఆటో డ్రైవర్స్‌అసోసియేషన్ అధ్యక్షునిగా ప్రమోద్

ఉప్పల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : ఉప్పల్ ఆటో డ్రైవర్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షునిగా బిజెపి మేడ్చల్ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ క్యాదరి ప్రమోద్ కుమార్ ఎన్నికైయ్యారు. ఈ మేరకు ఆదివారం జరిగిన సమావేశంలో ఆటో యూనియన్ కమిటిని ఎన్నుకున్నారు. ఆటో డ్రైవర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రసిడెంట్‌గా సలీమ్, ప్రధాన కార్యదర్శిగా యాదగిరి, ఉపాధ్యక్షులుగా ఆశు, నయిమ్, జగదీష్, సంయుక్త కార్యదర్శిగా సద్దాం, అడ్వయిజర్‌గా ఖదీర్, ఎర్ర నరసింహా, సదక్, హంజా నియమితులైయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఆటో డ్రైవర్ల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామని క్యాదరి ప్రమోద్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

మోడీ మన్‌కీబాత్‌ను వీక్షించిన బిజెపి నేతలు

ఉప్పల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : ప్రధాని నరేంద్రమోడీ మన్‌కీబాత్ కార్యక్రమాన్ని ఆదివారం హబ్సిగూడ డివిజన్‌కు చెందిన పలువురు బిజెపి నేతలు వీక్షించారు. డివిజన్ అధ్యక్షుడు కక్కిరేణి హరీష్ ఆధ్వర్యంలో బిజెపి నేతలు సంజయ్‌పటేల్, సుమన్‌రావు, రవీందర్‌రెడ్డి, రంగ రవి, హేమంత్ మూలే, ప్రవీణ్ తదితరులు పాల్గొని ప్రధాని మోడీ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కక్కిరేణి హరీష్ మాట్లాడుతూ ప్రధాని మోడీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలు ప్రతి ఒక్కరికి అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

హయత్‌నగర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: నేటి యాంత్రిక జీవనంలో ప్రతిఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని రాఘవేంద్రకాలనీలో కాలనీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో కామినేని ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన హెల్త్‌క్యాంపును ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ప్రజారోగ్యంపై నిర్లక్ష్యం చూపుతోందని, కార్పొరేట్ వైద్యాన్ని పేదలకు అందేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కేంద్రం ప్రజలకు ఉచిత వైద్యం అందించేందుకు ఎన్నో పథకాలు ప్రవేశపెడుతోందని తెలిపారు. కానా రాష్ట్ర ప్రభుత్వం వాటిని పేదలకు అందకుండా అడ్డుపడుతోందన్నారు. వైద్యం అందక ఏ ఒక్కరు ప్రాణాలు కోల్పోరాదన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులు సామాజిక సేవా దృక్పదంతో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను కాలనీవాసులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నర్సయ్య, ప్రధాన కార్యదర్శి చిన్న, నాయకులు ఎర్రవెల్లి సత్యనారాయణ, గంగాని శ్రీను పాల్గొన్నారు.

వనస్థలిపురంలో ఉచిత గుండె వైద్య శిబిరం

వనస్థలిపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: వనస్థలిపురంలోని శ్రీకృష్ణ ఎండో అండ్ డయాబెటిక్ సెంటర్‌లో యశోద హాస్పిటల్ సోమాజిగూడ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో ఉచితంగా కార్డియాలజీ కన్సల్టేషన్, 2డి ఎకో, ఈసీజీ పరీక్షలు ఉచితంగా చేయడం జరిగింది. ఇందులో 100 మంది కన్సల్టేషన్ సేవలను వినియోగించుకున్నారు. కార్యక్రమంలో కార్డియాలజీ నిపుణులు డా.జగదీష్ మాదిరెడ్డి, శ్రీకృష్ణ ఎండో అండ్ డయాబెటిక్ సెంటర్ ఎండీ డా.జె.నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

టిడిపి యువగళం పాదయాత్ర సిడి ఆవిష్కరణ

తెలుగుదేశం పార్టీ సిడి ఆవిష్కరిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు, అశోక్‌కుమార్‌గౌడ్ తదితరులు

ఉప్పల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో మల్కాజిగిరి టిడిపి నేత కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో రూపొందించిన టిడిపి యువగళం సిడిని ఆదివారం టిడిపి అధినేత చంద్రబాబు అవిష్కరించారు. ఈ మేరకు టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టిడిపి అధినేత చంద్రబాబు, మల్కాజిగిరి టిడిపి అధ్యక్షుడు కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఇంటింటికి వెళ్లి బొట్టు కార్యక్రమం చేపట్టాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో చేపట్టిన పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి డివిజన్ అధ్యక్షుడు తిక్క ప్రకాష్, హరికృష్ణ పాల్గొన్నారు.

నిరంతర నిఘా సీసీ కెమెరాలతోనే సాధ్యమవుతుంది : మహేందర్‌గౌడ్

ఓంనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఏర్పాటు అవగాహన సదస్సులో మాట్లాడుతున్న బండ్లగూడ జాగీర్ మేయర్ మహేందర్‌గౌడ్

నార్సింగి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : నిరంతర నిఘా ఒక్క సీసీ కెమెరాలతోనే సాధ్యమవుతుందని, ప్రజలందరూ తమ ఇళ్లు, కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం కిస్మత్‌పూర్‌లోని ఓంనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సుధార్(ఆజీ ఆర్మీ జవాన్) ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహేందర్‌గౌడ్ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100.మంది పోలీసులతో సమానంగా పని చేస్

మారేడ్‌పల్లి డక్కన్ క్లబ్ ఎన్నికలు ప్రశాంతం

కంటోన్మెంట్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం ఈస్ట్ మారేడ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన డక్కన్ క్లబ్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. క్లబ్‌లో 973 మంది సభ్యులు ఓటర్లు ఉన్నారు. అధ్యక్ష పదవి కోసం అనీల్ కుమార్, సురేశ్ రావ్, సునీల్ శెట్టిలు పోటీ పడ్డారు. 3 కార్యవర్గ సభ్యుల స్థానాలకు అనురాధ నాయుడు, చింతపండు మల్లేశ్, శంకర్ రావ్, ఎం.శ్రీనివాస్ గుప్త, వెంకటేశ్‌లు పోటీపడ్డారు. ఈ ఎన్నికలు సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరిగింది.

చార్మినార్ భాగ్యలక్ష్మీ మందిరంలో పూజలు నిర్వహించిన కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్



చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

చార్మినార్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ ఆదివారం చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరాన్ని సందర్శించారు.శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ అమ్మవారి ఆశీస్సులు పొందారు. మందిరం కమిటి ట్రస్టీ శశికళ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్‌ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మహిపాలిరెడ్డి పాల్గొన్నారు.

బోర్డు ఎన్నికల్లో పార్టీలో పనిచేసే వారికే టికెట్లు కెటాయించాలి : బిఆర్ఎస్ నేత కిరణ్

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నేతలు కిరణ్, పెంట శ్రీహరి, చొల్లేటి రమేశ్ తదితరులు

కంటోన్మెంట్,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీలో పనిచేసిన వారికి, తెలంగాణ ఉద్యమ కారులకు టికెట్లు కెటాయించాలని 5వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షుడు కిరణ్ కుమార్ తెలిపారు. ఆదివారం 5వ వార్డులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కిరణ్ మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గానికి 5 పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన జి.సాయన్న అకాల మరణం చెందడంతో పార్టీ కార్యకర్తలు, నాయకులు బాధపడుతున్న సమయంలో బోర్డు ఎన్నికల ప్రకటన జరిగింది. అయితే కొందరు పార్టీలో పనిచేయని వారికి, జెండాలె మోయనికి వారికి బిఆర్ఎస్ టికెట్లు ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతుందన్నారు. పార్టీలో పని చేసిన వారికి, తెలంగాణ ఉద్యమ కారులకు టికెట్లు కెటాయించాలని అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పెంట శ్రీహరి, చొల్లేటి రమేశ్, రేపాల వెంకటేశ్వర్లు, భాస్కర్ ముదిరాజ్, సనాది శ్రీను, 4వ వార్డు అధ్యక్షుడు వినోద్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉర్సు ఉత్సవాల్లో ఎమ్మెల్యే

శైలిగార్డెన్‌లో నిర్వహించిన ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు, కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్‌రెడ్డి

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని నేరేడ్‌మెట్ డివిజన్ యాప్రాల్ శైలి గార్డెన్‌లో ఉన్న దర్గాలో నిర్వహించిన ఉర్సు ఉత్సవాల్లో ఆదివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు పాల్గొన్నారు. అనంతరం ఉత్సవాల్లో నిర్వహించిన పలు కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందరర్భంగా ఆయన మాట్లాడుతూ ఉర్సు ఉత్సవాలను ప్రశాంతమైన వాతవారణంలో నిర్వహించుకోవాలని తెలిపారు. ముస్లిం సోదరులకు ఉర్సు పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి, సర్కిల్ బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు ఉపేందర్‌రెడ్డి, నాయకులు గోకుల్ చిత్ర, మహత్య, చెన్నారెడ్డి, శివ, శ్రీనివాస్, మహేష్, రవీందర్, జయరాం, రమేష్, మోహన్, ముఖేష్, కిశోర్, ఉత్తమ్‌రెడ్డి, లోహిత్, గోపి, ఆంజనేయులు, నవీన్, నవనీత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టైప్ రైటింగ్ ఇనిస్టిట్యూట్‌ల సమస్యల పరిష్కారానికి కృషి : మర్రి రాజశేఖర్ రెడ్డి

మాట్లాడుతున్న మర్రిరాజశేఖర్ రెడ్డి

కంటోన్మెంట్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: టైప్ రైటింగ్ ఇనిస్టిట్యూట్ యజమానుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. బోయిన్‌పల్లిలోని తెలంగాణ రికగ్నైజ్‌డ్ టైప్ రైటింగ్, షార్ట్ హ్యాండ్ కంప్యూటర్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ టైప్ ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపల్స్ ఎదుర్కొంటున్న సమస్యలను సాంకేతిక విధ్యా శాఖ ఉన్నతాధికారులకు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లుతానని హామినిచ్చారు. టైప్ పాస్‌అయిన ఎంతో మంది విధ్యార్థులు ఉద్యోగాల నోటిఫికేషన్ల కోసం ఎదిరి చూస్తున్నా ప్రభుత్వం వీరికి మొండి చూపి చూపించడం గురించి మాట్లాడుతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు టైప్ రైటింగ్ ఇనిస్టిట్యూట్‌ల యజమానులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

వైద్య శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్, వైద్యులు

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : వైద్య శిబిరాలు వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగం కలుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బుద్వేల్ రైల్వేస్టేషన్ బస్తీలో ఆదివారం అగర్వాల్ సేవాదళ్,బద్రీ విశాల్ ట్రస్ట్,నిర్మలాదేవి ట్రస్ట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను అన్ని విధాల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేద ప్రజలు కోసం ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినందుకు అభినందిస్తున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు టి. ప్రేమ్‌గౌడ్,అక్కెం రాఘవేందర్ యాదవ్, సరికొండ వెంకటేష్, రాజేష్‌తో పాటు పలు ఆసుపత్రులకు చెందిన వైద్యులు, ట్రస్ట్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి పుస్తె, మెట్టెలు అందజేత



సంగమేష్ కుటుంబానికి పుస్తె, మెట్టెలను అందిస్తున్న అంబటి

మెహిదీపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : పేద వారికి సహాయం చేయడంలోనే నిజమైన ఆనందం కలుగుతుందని బిఆర్ఎస్ నాయకులు, అంబటి అంజయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అంబటి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం గుడిమల్కాపూర్ డివిజన్‌కు చెందిన బిఆర్ఎస్ నాయకులు సంగమేష్ కుమార్తె వివాహానికి అంబటి శ్రీనివాస్ పుస్తె - మెట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీలో పనిచేస్తున్న సంగమేష్ కుటుంబం నిరుపేద కుటుంబం అని, ఇతను ఆటో నడపుకొని తన కుటుంబాన్ని పోషిస్తున్నాడని తెలిపారు. అంబటి అంజయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆయన వెంట అంబటి అంబిక, అంబటి అనిత, వెంకటమ్మలు ఉన్నారు.

బిజెపిని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పని చేయాలి: అందెల శ్రీరాములు యాదవ్

బిజెపి శక్తి కేంద్రం సమావేశంలో మాట్లాడుతున్న అందెల శ్రీరాములు యాదవ్

సరూర్‌నగర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: వచ్చే ఎన్నికల్లో బిజెపిని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలని మహేశ్వరం నియోజకవర్గ పార్టీ ఇంఛార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని సాయినగర్‌లో బిజెపి శక్తి కేంద్రం ఇంఛార్జి పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమంలో, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో సిఎం కెసిఆర్ విఫలయ్యారని ఆరోపించారు. దేశంలో, రాష్ట్రంలో బిజెపి అనుకూ ల పవనాలు ఉన్నాయనీ ఈ నేపథ్యంలో పార్టీ శ్రేణులు క్షేత్ర స్థాయిలో పార్టీని మరిం త బలోపేతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ ఛైర్మన్, రాష్ట్ర పార్టీ సీనియర్ నాయకుడు కొలన్ శంకర్‌రెడ్డి, కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్‌గౌడ్, పార్టీ నాయకులు గడ్డం వెంకటేశ్, నవారు శ్రీనివాస్‌రెడ్డి, చలమారెడ్డి, కొంతం సంపత్‌రెడ్డి, బండ్యాల శంకర్‌రెడ్డి, జోరల ప్రభాకర్, గుండె నాగార్జున బాబు తదితరులు పాల్గొన్నారు.

యువత దేహదారుఢ్యానికి వ్యాయామం ఎంతో అవసరం : ఎమ్మెల్యే మాధవరం

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : యువత దేహదారుత్యానికి వ్యాయామం ఎంతో ప్రాముఖ్యత చూపిస్తున్నారని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం సబ్దార్ నగర్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన జియస్‌ఫిట్‌నెస్ జిమ్‌ను స్థానిక కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్‌తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఎప్పటికపుడు ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకునేందుకు వ్యాయామం చేయడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వం తరపున ప్రతి డివిజన్‌లోని కాలనీలల్లో బస్తీలలో పార్కుల వద్ద ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని చాలా వరకు ఉదయం సాయంత్రం వేళల్లో పార్కులకు వచ్చి సందర్శకులు స్థానికులు ఎంతో ఉత్సాహంగా వ్యాయామం చేస్తున్నారని తెలిపారు. వ్యాయమం చేయడం వలన మనసులోని భారం అంతా తగ్గిపోతూ రోజంతా ఎంతో ఉత్సాహంగా విధులను నిర్వహించుకోవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం మైనార్టీసెల్ అధ్యక్షులు ఎమ్‌డి గౌసుద్దీన్, నిర్వాహకులు మహ్మద్ గౌసుద్దీన్, షేక్ జహంగీర్, కోఆర్డినేటర్ వీరారెడ్డి, సబ్దార్‌నగర్ బస్తీ అధ్యక్షులు హమీద్, రఫీక్, సలీమ్, యోగిరాజు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలతో ప్రజలకు ఎంతోమేలు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేసి రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని బిజెపి జిల్లా నాయకులు పాతూరి సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్ చౌరస్తాలో జరిగిన ప్రజాగోస-బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా స్వామివివేకానంద శక్తి కేంద్రం ఇంచార్జ్ కొమ్మిడి మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్నర్‌మీటింగ్‌లో సుధాకర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు.

పెరిగిన ధరల ప్రకారం మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్‌లు పెంచాలి

రాజ్యసభ సభ్యులు, బిసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య

ర్యాలీ లో పాల్గొన్న ఆర్.కృష్ణయ్య తదితరులు

ధర్నాచౌక్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త: పెరిగిన ధరలకు అనుగుణంగా గురుకుల పాఠశాల మరియు కాలేజీ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్‌లు పెంచాలని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న 8 లక్షలమంది ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్‌లు పెంచాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది విద్యార్థులతో కలసి బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు జి.అంజి, నీల వెంకటేష్, వేముల రామకృష్ణల ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో భారీ ర్యాలీ, బహిరంగసభ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరై ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఇటీవల నిత్యావసర వస్తువుల ధరలు మూడు రెట్లు పెరిగినప్పటికీ మెస్ చార్జీలు మాత్రం ఆరు సంవత్సరాల క్రితం ఉన్న ధరల ప్రకారం కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని ధరలు పెరిగిపోవటంతో హాస్టల్, గురుకులాలలో విద్యార్థులకు మెనూ పాటించటానికి డబ్బులు సరిపోక నాసిరకం ఆహారం వండటం, గుడ్లు, పండ్లు వంటివి తగ్గించటం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించటం అన్యాయమని, హాస్టల్ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలనే ఆలోచన ప్రభుత్వానికి రాకపోవటం దుర్మార్గమని ధ్వజమెత్తారు. సంబంధిత మంత్రులు, కమీషనర్లు ఒక్కనాడు కూడా హాస్టళ్లను సందర్శించి, విద్యార్థుల సాదక బాధలు తెలుసుకోలేదని ఆరోపించారు. బయట మామూలు చిన్న హోటల్స్‌లో సైతం భోజనం 80 ఉంటే, హాస్టల్ విద్యార్థుల భోజనానికి 10 రూపాయలు ఎలా సరిపోతాయని ప్రశ్నించారు. ఇప్పటి విద్యార్థులు అంటే భావి భారత పౌరులని, వారే భవిష్యత్తులో డాక్టర్లుగా, ఇంజనీర్లుగా శాస్త్రవేత్తలుగా, నాయకులుగా ఎదుగుతారని, అటువంటి వారికి నాసిరక భోజనం పెడితే జ్ఞాన సమాజం ఎలా ఏర్పడుతుందని ప్రశ్నించారు. గతంలో ఉన్నత విద్యలకు ట్యూషన్ ఫీజులు, స్పెషల్ ఫీజులు అన్నీ ప్రభుత్వమే భరించేదని, 2014 నుండి ప్రభుత్వం పూర్తి ఫీజుల స్కీంకు గండి కొట్టి జీవో జారీ చేయటం వల్ల బీసీ విద్యార్థులు చదువులు మానుకుంటున్నారని అన్నారు. ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థుల కు పూర్తి ఫీజులు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి ఫీజులు మంజూరు చేస్తోంది కానీ బీసీ విద్యార్థులకు మాత్రం పూర్తి ఫీజులు మంజూరు చేయటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వంకు బీసీలపై ఎందుకింత వివక్ష అని ప్రశ్నించారు. ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని, బీసీ, ఈబీసీ విద్యార్థుల పూర్తి ఫీజుల స్కీం ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ ఈబీసీ మైనార్టీ విద్యార్థుల గత రెండు సంవత్సరాల ఫీ బకాయిలు 3,500 కోట్లు వెంటనే చెల్లించాలని, ఐఐటి, ఐఐఎం కోర్సులకు ఫీ రియంబర్స్‌మెంట్ పథకం వర్తింపచేయాలని, బీసీ జనాభాకు అనుగుణంగా మరో 240 బీసీ గురుకుల పాఠశాలలు మంజూరు చేయాలని, బీసీ హాస్టళ్లకు, గురుకులాలకు స్వంత భవనాలు నిర్మించాలని కోరారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు సతీష్, రాందేవ్, టి.రాజ్‌కుమార్, సుధాకర్, ఎర్ర సత్యం తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలపై రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు: మనోహర్‌రెడ్డి

సరూర్‌నగర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: ప్రధాని నరేంద్ర మోడి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ ప్రజలకు సంజీవనిగా మారిందని రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు డాక్టర్ మనోహర్‌రెడ్డి అన్నారు. ప్రజా గోస బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా బాలాపూర్‌లో రాష్ట్ర పార్టీ నాయకుడు, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి కేంద్రం గడచిన తొమ్మిదేళ్ళల్లో ఐదు లక్షల కోట్లు మంజూరు చేసిందనీ అయితే కేంద్ర సంక్షేమ పథకాలను అడ్డుకుంటూ బిఆర్ఎస్ కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. వచ్చేది రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మునగాల ప్రభాకర్‌రెడ్డి, పెద్దింటి సుధాకర్, శ్యామబాబు, బంగారు బాలకృష్ణ, శ్రీనివాస్, రవికుమార్, మధుసూదన్‌రెడ్డి, సాంబ, విజయ్‌కుమార్, గడ్డం వెంకటేశ్, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

బిజెపి పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయాలి

వివేకానందనగర్‌లో జరిగిన ప్రజా గోస బిజెపి భరోసా కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గం బిజెపి ఇన్‌చార్జ్ మాధవరం కాంతారావు

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : బిజెపి పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేస్తూ రాబోయే రోజుల్లో మరింత శక్తివంతంగా ఎదిగేలా చేయాలని మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షులు పన్నాల హరిశ్చంద్ర రెడ్డి, నియోజకవర్గం బిజెపి ఇన్‌చార్జ్ మాదవరం కాంతారావులు అన్నారు. ఆదిరవారం వివేకానంద నగర్ కాలనీలో మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పులిగోళ్ళ శ్రీనువాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా గోస బిజెపి భరోసా శక్తికేంద్రం కార్నర్ మీటింగ్‌లో వారు పాల్గొన్నారు. వివేకానందనగర్ తులసీ నగర్ చెందిన బూత్ మెంబర్‌లతో ఈ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారికి దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో నియోజక వర్గం కన్వీనర్ శ్రీకర్‌రావు, మైనార్టీ అధ్యక్షులు షాజహాన్, శక్తికేంద్రం ఇన్‌చార్జ్‌లు బొంతు హరికృష్ణ, అంకిత్ సింగ్, బూత్ అధ్యక్షులు జి మోహన్, బల్‌వీర్‌సింగ్, రామకృష్ణ, జల్లారవి, కిషోర్‌కుమార్, శివశంకర్, పాల్గొన్నారు.

ఈనెల 28న వివేకానందనగర్‌లో భారీ బహిరంగ సభ : పులిగోళ్ళ శ్రీనువాస్‌యాదవ్

బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేది సాయంత్రం 6గంటలకు భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు పులిగోళ్ళ శ్రీనువాస్ యాదవ్ తెలిపారు. వివేకానందనగర్‌లోని వివేకానంద విగ్రహం వద్ద నిర్వహించే ఈసభకు సీనియర్ బిజెపి నాయకురాలు విజయశాంతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారని ఈసభకు విజయవంతం చేసేందుకు నాయకులు కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

ఏఐసిసి ప్లీనరీలో ప్రముఖులను కలిసిన మహేశ్వరం కాంగ్రెస్ నేతలు

సరూర్‌నగర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: ఛత్తీస్‌ఘడ్‌లోని రాయ్‌పూర్‌లో గత మూడు రోజులుగా జరుగుతున్న ఏఐసిసి ప్లీనరీ సందర్భంగా తరలివెళ్ళిన మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన తెలంగాణ పిసిపి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డిలు అక్కడ పలువురు కాంగ్రెస్ ప్రముఖులను కలిసారు. ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ప్లీనరీలో వారు ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, పార్టీ అగ్రనేతలు దిగ్విజయ్ సింగ్, కర్నాటక మాజీ సిఎం సిద్దరామయ్య తదితరులను కలిసారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో వారు కాంగ్రెస్ ప్రముఖులను కలిసారు.

సింహవాహిణి మహంకాళి ఆలయం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి వేణుగోపాల చారి

చాంద్రాయణ గుట్ట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : చారిత్రాత్మక లాల్‌దర్వాజ శ్రీ సింహవాహిణి మహంకాళి ఆలయం ఫోర్‌మెన్ కమిటీ అమ్మవారి దశావతారంతో రూపొందించిన 2023, 24 క్యాలెండర్‌ను సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ సమక్షంలో కేంద్ర మాజీ మంత్రి, ఐడీసీ చైర్మన్ డాక్టర్ వేణుగోపాల చారి ఆవిష్కరించారు. ఉదయం అమ్మవారికి వేద పండితులు మంత్రోచ్చరణల మధ్య నిర్వహించిన పూజా కార్యక్రమం అనంతరం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేణుగోపాల చారి మాట్లాడుతూ ఆలయ కమిటీ ప్రతినిధుల అభ్యర్థన మేరకు ఏడు వారణాసి కాశీ శ్రీ విశాలాక్షి అమ్మవారికి లాల్‌దర్వాజ ఆలయ కమిటీ తరపున బోనాల సమర్పణ ఉత్సవ వేడుకలు నిర్వహించడానికి అవసరమైన సహకారం అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫోర్‌మెన్ కమిటీ చైర్మన్‌లు సోసాని సురేందర్ ముదిరాజ్, బద్రీనాథ్ గౌడ్, షీరా రాజ్ కుమార్, శివకుమార్ యాదవ్, కమిటీ సభ్యులు విష్ణుగౌడ్, విజయ్ కుమార్, వెంకటేష్, పోసాని సదానంద్ ముదిరాజ్, సుధాకర్ ముదిరాజ్, రంగ శ్రీకాంత్ గౌడ్, ధర్మవీర్ తదితరులు పాల్గొన్నారు.

బిసి కమిషన్ చైర్మన్ హన్సరాజ్ అహీర్‌ను కలిసిన బిజెపి నాయకులు

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : జాతీయ బిసి కమిషన్ చైర్మన్ హన్సరాజ్ అహీర్‌ను రంగారెడ్డి జిల్లా బిజెపి ఓబిసి మోర్చ అధ్యక్షులు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సుల్గే వెంకటేష్, బిజెపి నాయకులు వాసు,హరి కిషన్, జి.నేరుట్ల జగన్‌లు కలిశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్‌కు చెందిన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

నక్లెస్ రోడ్డులో జరిగిన వరల్డ్ రేర్ డిసీజస్ డేలో బైక్‌తాన్, వాక్‌థాన్ ర్యాలీ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన సీనియర్ ఐఎస్ అధికారి జయేష్ రంజన్

గోల్నాకలో జోరుగా హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమం

గోల్నాకలో జరిగిన హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఓబిసి చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్, మైనార్టీ విభాగం రాష్ట్ర చైర్మన్ షేక్ అబ్దుల్లా సోహైల్

హైదరాబాద్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : ఏఐసిసి పిలుపు మేరకు హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా అంబర్‌పేట నియోజకవర్గం లోని గోల్నాక డివిజన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఓబిసి చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్, మైనార్టీ విభాగం రాష్ట్ర చైర్మన్ షేక్ అబ్దుల్లా సోహైల్‌లు ముఖ్యఅతిథులుగా వచ్చారు. ఈ సందర్భంగా నూతి శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ ఇచ్చిన సందేశాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఇంటికి చేరవేయాల ని పిలుపు నిచ్చారు. ఈ దేశ సమగ్రత,, సమైక్యతను కాపాడుకోవాల్సి బాధ్యత ప్రతి భారతీయ పౌరుడిపై ఉందని తెలియజేశారు. గత ఎనిమిదేళ్లుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద మధ్య తరగతి కుటుంబాలు పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని, వారి అభ్యున్నతి కోసం ఏ కృషి చేయలేదని విమర్శించారు. నిత్యావసర వస్తువులు, గ్యాస్, పాలక పదార్థాలపై జీఎస్టీ విధిస్తూ విపరీతంగా ధరలను

పాదయాత్రకు తరలివెళ్తున్న పారిశుధ్య కార్మికులు

కొనసాగుతున్న పారిశుధ్య కార్మికుల పాదయాత్ర

తలకొండపల్లి ఫిబ్రవరి26,ప్రభాతవార్త: గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గుమ్మడి కురుమయ్య డిమాండ్ చేశారు.తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలో కొనసాగుతున్న పాదయాత్రకు తలకొండపల్లి మండలం నుంచి పారిశుధ్య కార్మికులు తరలివెళ్లారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....పారిశుధ్య కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం ప్రతి కార్మికునికి రూ.15,600వేలు ,కారొబార్ బిల్ కలెక్టరుకు రూ.19,వేల ఐదు వందలు ,కంప్యూటర్ ఆపరేటర్లకు రూ.22వేల 750ల వేతనాలు ఇవ్వాలని ,జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని ఎత్తివేయాలని అదే విధంగా గ్రామాల పరిశుభ్రతలో ప్రముఖ పాత్ర వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు మొదటి ప్రాముఖ్యతగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని, ఇండ్ల స్థలం ఉండి ఇండ్లు లేని వారికి తక్షణమే ఐదు లక్షలు మంజూరు చేయాలని పేర్కొన్నారు.ఈ పాదయాత్రలో మండల అధ్యక్షురాలు బి.యాదమ్మ,మండల కో కన్వీనర్ రవనీల,మండల కమిటీ సభ్యులు యాదయ్య,పాండు,పారిశుధ్య కార్మికులు రాములమ్మ,రామచంద్ర, రాములు,మైసయ్య,పోచమ్మ,అంజయ్య,జంగమ్మ,కురుపయ్య,నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

మేడ్చల్, ఫిబ్రవరి 26. ప్రభాతవార్త ః సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండి సమాజంలోని ప్రజలు సైబర్ నేరాలకు మోసపోకుండా అవగాహన కల్పించాలని మేడ్చల్ పోలీసులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. మేడ్చల్ పట్టణంలోని ఓ ప్రైవేట్ బాలుర వసతి గృహంలో బీ టెక్ విద్యార్థులతో ఆదివారం మేడ్చల్ పోలీసులు సమావేశం ఏర్పాటు వివిద సైబర్ నేరాల గురించి వివరించారు. అదే విదంగా వాహనాలు నడిపే విద్యార్థులకు డ్రైవింగ్ లైసెన్, వాహన ఇన్సూరెన్స్ ఉండాలని, ట్రిబుల్ రైడింగ్ చేయరాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉర్సే షరీఫ్ దర్గా అభివృద్ధికి కృషి చేస్తా

ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి

మేడికొండ ఉర్సే షరీఫ్‌దర్గాలో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే మహేష్‌రెడి,జడ్పీటీసి మేఘమాల,సర్పంచ్ అనంతరెడ్డి

పూడూరు,ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : ఉర్సే షరీఫ్ దర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి పేర్కొన్నారు.పూడూరు మండలం పరిధిలోని మేడికొండ గ్రామంలో జరుగుతున్న ఉర్సే షరీఫ్ హజ్రత్ సయ్యద్ నూరోద్దీన్ సాతో షహీద్ సాహబ్ ఖిల్లా రహ్మాతుల్లా అలై ఉరుసు ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు ఆదివారం ,మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు,స్థానిక సర్పంచ్ అనంతరెడ్డిలతో కలిసి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరిగే ఉరుసు ఉత్సవాలకు భక్తులు భారీ ఎత్తున హాజరవుతున్నందున మంచినీటి సౌకర్యాన్ని కల్పించేందుకు దర్గా ఆవరణలో మంచినీటి,మరుగుదొడ్లను కల్పించేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జరిగిన ఉరుసు కార్యక్రమంలో భాగంగా భక్తులు కందుర్గు,అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఉరుసు నిర్వాహణ కమిటీ అద్వర్యంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని ఉర్సే షరీఫ్ హజ్రత్ సయ్యద్ నూరోద్దీన్ సాతో షహీద్ సాహబ్ ఖిల్లా రహ్మాతుల్లా అలై దర్గకు దట్టీలు కప్పి,పుష్పాలంకరణ చేసిన అనంతరం ఫాత్యా ఇచ్చి ముస్లీం మతగురువులతో ప్రార్థనలు చేశారు.అదేవిధంగా శుక్రవారం నందల్ శనివారం రోజున దీపారాధన.కవ్వాలి,అన్నదానం, ఆదివారం మీదున్నబీ,సలాం కార్యక్రమాలు జరిగాయి.వికారాబాద్,పూడూరు, పరిగి,షాబాద్,కొందూర్గు,చౌదరిగూడెం తదితర మండలాలనుండి భక్తులు భారీఎత్తున పాల్గొని తమ మ్రొక్కులను తీర్చుకున్నారు. పరిగి మార్కెట్ కమిటి మాజీ అధ్యక్షులు అజారుద్దీన్, పిఎసిఎస్ మాజీ అదక్షుడు నర్సింహ్మారెడ్డి,సర్పంచ్ బుచ్చన్న యాదవ్, మండల స.హ చట్టం కన్వీనర్ ఎ వెంకటయ్య, నాయకులు టి రాజేందర్,జంగయ్య, వినయ్‌రెడ్డి పాల్గొన్నారు.

పార్లమెంటులో బిజేపి ప్రభుత్వం బిసి బిల్లు పెట్టాలి

-తాలుక బిసి సంఘం అధ్యక్షులు బస్వరాజ్

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కొడంగల్,ఫిబ్రవరి26,ప్రభావార్త : పార్లమెంట్‌లో బిజేపి ప్రభుత్వం బిసి బిల్లు పెట్టాడానికి ఉన్న ఇబ్బంది ఏంటి అని కొడంగల్ బిసి సంఘం తాలుక అధ్యక్షులు మన్నె బస్వరాజ్ యాదవ్, చంద్రశేఖర్‌గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్య సభ సభ్యులు ఆర్ కృష్ణయ్య అధ్వర్యంలో బిసిలకు చట్టసభలలో రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని,కేంద్రప్రభుత్వంలో ప్రత్యేకంగా బిసి మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని మండల కమీషన్ రిజర్వేషన్లు పూర్తిగా అమలు చేయాలని పోరాటం చేస్తున్న కేంద్రప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడాలేదని విమర్శించారు.2శాతం ఉన్న ఈ బిసిలకు 10శాతం రిజర్వేషన్లు అమలు చేయడం ఎంత సమంజసం అని కేంద్రాన్ని నిలదీశారు.వెనుకబడిన అగ్రవర్ణాలు తమకు రిజర్వేషన్లు కావాలని ఎనాడు పోరాటం చేయలేదని,అలాంటి వారికి కూడా రిజర్వేషన్లు అమలు చేశారన్నారు.బిజి సంఘం నాయకులు సేరి వెంకటపురం మాదవులు, తదితరులు పాల్గొన్నారు.

బిజేపి అధికారంలోకి వస్తే ఉచిత విద్యా, వైద్యాన్ని అందిస్తాం

బిజేపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సాహు శ్రీలత

పెద్దేముల్, పిబ్రవరి 26, ప్రభాతవార్త: రాష్ట్రంలో బిజేపి అధికారంలోకి వస్తే ఉచిత విద్య, వైద్యాన్ని అందిస్తామని ఆ పార్టీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సాహు శ్రీలత అన్నారు. శక్తి కేంద్రం ఇంచార్జ్ శ్రీనివాస్ అధ్వర్యంలో ఆదివారం పెద్దేముల్ మండలంలోని మారెపల్లిలో ప్రజా గోస బిజేపి భరోసా కార్నర్ సమావేశానికి ఆమే ముఖ్య అతిథిగ హాజరయ్యారు. మాజి యంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నిరుపేదలైన విద్యార్థులకు జేకేయంఆర్ ఫౌండేషన్ ద్వారా రూ. 1500లను అందజేశారు. పెద్దేముల్ గ్రామంలో నిరుపేదలైన ఐదుగురికి 10 కిలోల చొప్పున బియ్యాన్ని, బ్లాంకెట్స్‌ను అందజేశారు.మండల బిజేపి అధ్యక్షుడు సందీప్‌కుమార్, బూత్ అధ్యక్షులు, అసెంబ్లి కన్వీనర్ రజనికాంత్, సోషల్ మీడియా కన్వీనర్ యాదయ్య,సీనియర్ నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎడ్యూకేషనల్ ఫెయిర్ ప్రారంభిస్తున్న మండల విధ్యాధికారి

ఎడ్యూకేషనల్ ఫెయిర్ అదుర్స్

విద్యార్థులను అభినందించిన మండల విధ్యాధికారి

తాండూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త: తాండూరు పట్టణంలోని క్రిష్ణవేణి కాన్సెప్ట్ పాఠశాలలో ఆదివారం ఎడ్యూకేషనల్ ఫెయిను అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విధ్యాధికారి వెంకటయ్యగౌడ్, తెలంగాణ రాష్ట్ర సైన్స్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎన్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా విదార్థులు ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శన, ఆకృతులు పలువురిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు వారి వారి మేదస్సును ఉపయేగించి నైపున్యాన్ని ప్రదర్శించారు. వివిద ఆకృతులతో ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. వివిద రకాల వస్తువులను తయారుచేసి ప్రదర్శించారు. స్వచ్ఛత, పరిశుభ్రతతో పాటు వివిద రకాల వ్యవసాయ పరికరాలు, ఆట వస్తువులు, ఫోటోఫ్రేమ్‌లు, పేపర్ బొమ్మలు తదితర వస్తువులను తయారు చేసి ప్రదర్శించారు. అదేవిదంగా పర్యావరణం, వ్యవసాయానికి సంబందించి ఆయా వేషదారణలతో పాటు సంబందింత ప్రదర్శనలను ఏర్పాటు చేసి అథితులకు వివరించారు. ప్లాస్టిక్ వినియోగం, కర్మాగారాల వల్ల ఏర్పడు కాలుష్యం, వ్యవసాయం, త్రాగునీటి వ్యవస్థ, బొగ్గు తయారి, నీటినిల్వ, ఇంకుడు గుంతలు తదితర ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అదేవిదంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛభారత్‌తో పాటు బేటీ బచావ్- బేటీ పడావ్ తదితర పథకాలపై ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులు విద్యార్థులు ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు. ఆయా ప్రదర్శణలకు సంబందించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరోవైపు విద్యార్థుల ప్రదర్శనలు తిలకించేందకు పెద్ద ఎత్తున తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి ప్రదర్శనను తిలకించారు. విద్యార్థులలో దాగిఉన్న కళానైపుణ్యాన్ని వెలికితీసేందుకు పాఠశాలలో ఇంలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడంపై విద్యాధికారి వెంకటయ్యగౌడ్ పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మల్లెపల్లి వెంకటేశం, ప్రిన్సిపాల్ ప్రశాంత్, డైరెక్టర్ సతీష్, పాఠశాల ఉపాధ్యాయ బృదం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంతో కాలిన హరితహారం మొక్కలు

ఆసుపత్రి పక్కన కాలిపోయిన టేకు మొక్కలు

పెద్దేముల్, పిబ్రవరి 26, ప్రభాతవార్త: పచ్చదనం- పరిశుభ్రత కోసం విరివిగా మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్షలాది రూపాయిలు వెచ్చిస్తున్న కొందరి అలసత్వం వల్ల ప్రభుత్వ లక్ష్యం నీరు కారిపోతోంది. ఇందుకు ఉదహరణగా పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పక్కన నాటిన మొక్కలు సిబ్బంది నిర్లక్షంతో కాలిపోయాయి. అయితే ఆసుపత్రిలో కాలం చెల్లిన మందులతో పాటు ఇతర వ్యర్థ పదార్థాలను ఆసుపత్రి పక్కన పడేసి సిబ్బంది నిప్పంటించారు. అయితే నిప్పంటించిన పక్కనే హరితహరం మొక్కలు ఉండటంతో అగ్నికి కొన్ని మొక్కలు కాలిపోయాయి. అయితే నిరంతరం సంరక్షణ చేయవలసిన సిబ్బందే నిర్లక్షంగా వ్యవహరించడంతో మొక్కలు కాలిపోయినట్లు తెలిసింది. ప్రభుత్వం హరితహరం కార్యాక్రమానికి నిధులు ఖర్చు పెడుతున్న కొందరి అధికారుల నిర్లక్షంతో అబాసుపాలువుతోంది. ఇది ఇలా ఉంటే ఆసుపత్రి పరిసరాలు పిచ్చి మొక్కలతో పాటు మురుగునీటితో కంపు కొడుతోంది. ఆసుపత్రి ఎదుటే ఎక్కడపడితే అక్కడ చెత్తచెదారం ఉన్న వాటిని పట్టించుకునే నాథులే కరువయ్యారు. నిత్యం ఆసుపత్రికి వచ్చె రోగులు పరిసరాలను చూసి అసంతృప్తిని వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైన సంబందిత అధికారులు స్పందించి ఆసుపత్రిని చక్కదిద్దేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ఆలయ నిర్మాణానికి తోడ్పాటునందిస్తాం

ఉప్పల ట్రస్టు చైర్మన్, జడ్పిటీసీ వెంకటేశ్‌గుప్త

సమావేశంలో మాట్లాడుతున్న ఉప్పల వెంకటేశ్‌గుప్త

ఆమనగల్లు, ఫిబ్రవరి26, ప్రభాతవార్త: ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి గ్రామంలో నిర్మించతలపెట్టిన మేరిమ్మ యాడి గుడి నిర్మాణానికి ఉప్పల ఛారిటుబుల్ ట్రస్టు తోడ్పాటునందిస్తుందని ట్రస్టు చైర్మన్, తలకొండపల్లి జడ్పిటీసీ ఉప్పల వెంకటేశ్‌గుప్త హామి ఇచ్చారు. ఆదివారం జరిగిన గుడి నిర్మాణ పనుల శంఖుస్థాపన కార్యక్రమంలో వెంకటేశ్‌గుప్త ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈమేరకు విఠాయిపల్లి గ్రామంలో గిరిజనులు పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్ళి వెంకటేశ్‌గుప్తకు ఘన స్వాగతం పలికారు. అనంతరం కాలినడకన గుడికి చేరుకుని అక్కడ జరిగిన ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో తలకొండపల్లి ఎంపిపి నిర్మల శ్రీశైలంగౌడ్, ఆమనగల్లు మున్సిపాలిటీ కౌన్సిలర్ సుజాతరాములు, గిరిజన పెద్దలు పాల్గొని ప్రసంగించారు. ఈసంధర్భంగా ఉప్పల వెంకటేశ్‌గుప్త మాట్లాడుతూ విఠాయిపల్లి గ్రామంలో మేరిమ్మ యాడి గుడి నిర్మాణంలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. సర్పంచులు, నాయకులు, గ్రామస్థులు గోపాల్‌నాయక్, లలిత జ్యోతయ్య, లక్ష్మణ్‌నాయక్, దేవుల నాయక్, కిషోర్‌బాలురాజు, శ్రీనివాస్‌రెడ్డి, సురేష్, రమేశ్, జగధీశ్వర్‌గుప్త, శంకర్, రామ్‌నాయక్, బాలునాయక్, శ్రీనునాయక్, రామునాయక్, రాజునాయక్ తదితరులు ఉన్నారు.

ఘనంగా అంబభవాని,సేవాలాల్ మహారాజ్‌ల ఉత్సవాలు

పూడూరు, పిబ్రవరి 26, ప్రభాతవార్త : పూడూరు మండలం పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో ఆదివారం అంబభవాని,సంతు సేవాలాల్ మహరాజ్‌ల ఊరేగింపు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.అంబభవాని,సంతు సేవాలాల్ మహరాజ్‌ల మందిరాల 7వ వార్షికోత్సవంలో భాగంగా శనివారం ఉదయం సేవాలాల్ మహరాజ్ మందిరంలో వేధపండితుల మధ్య యజ్ఞాలు,పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఊరేగింపులో సంతు సేవాలాల్ మహరాజ్ పల్లకి సేవలో భక్తులు తండోపతండాలుగా పాల్గొని బంజారా పాటలతోపాటు నృత్యాలు చేస్తూ గ్రామంలో వీధివీధిన అంబభవాని,సేవాలాల్ మహరాజ్‌లకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సర్పంచ్ కమ్లీబాయి పెంటయ్య అంబభవానిమాతా, సేవాలాల్ మహరాజ్‌లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ సంతు సేవాలాల్ మహరాజ్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ మహరాజ్ కమిటీ నాయకులు భాను ప్రకాష్,గోపాల్,బాలు,రాంజీ,రాజా,వినోద్‌కుమార్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ మహరాజ్ పల్లకిసేవ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

శ్రీనివాస్‌రెడ్డికి నివాళులర్పిస్తున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్‌గౌడ

కాంగ్రెస్ నేత శ్రీనివాస్‌రెడ్డికి అశ్రు నివాళి

మేడ్చల్, ఫిబ్రవరి 26. ప్రభాతవార్త ః మేడ్చల్ మండలంలోని డబిల్‌పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత, రాజకీయ కురవృద్దుడు శ్రీనివాస్‌రెడ్డి మృతికి పలువురు నేతలు సంతాపం వ్యక్తం చేసి నివాళులర్పించారు. అనారోగ్యంతో శనివారం ఆయన అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం ఆయన నివాసానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు మలిపెద్ది సుధీర్‌రెడ్డి, కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, కూన శ్రీశైలం గౌడ్, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, వివిద పార్టీల నేతలు విచ్చేసి బౌతికదేహం వద్ద పుష్పగుచ్చం సమర్పించి అశ్రు నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

పూజ కార్యక్రమంలో పాల్గొన్న గౌడిచర్ల వెంకటేష్

శంకర్‌పల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త : శంకర్‌పల్లి మండలం జన్వాడ గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని శంకర్‌పల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గౌడిచర్ల వెంకటేష్ తెలిపారు. ఆదివారం జన్వాడ గ్రామంలో స్వంత నిధులతో, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య సహకారంతో విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య సహకారంతో అభివృద్ధి పనులకు సహకరిస్తామన్నారు. ఈకార్యక్రమంలో నాగరాజు, నర్సింహ్మా, జైపాల్, గోపాల్, వీరయ్య, మహేష్, జంగయ్య, బాగయ్య తదితరులు ఉన్నారు.

ఆరుట్లలో బిజెపి శక్తి కేంద్ర సమావేశం

బిజెపి శక్తి కేంద్ర సమావేశంలో మాట్లాడుతున్న అరుణ్‌కుమార్

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త: మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో బిజెపి శక్తి కేంద్ర సమావేశం శనివవారం నూకం రాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅథితిగా అరుణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పంచాయితీలకు ఇస్తున్న నిధులను అదేవిదంగా ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు ఓటుతో బద్ధి చెప్పి రాష్ట్రంలో బిజేపి పార్టీని అధికారంలోకి తీసుకరావాలని కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి,రాష్ట్ర నాయకులు వింజమూరి వెంకట్‌రెడ్డి,మాజి వైస్ ఎంపిపి దన్నె భాషయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు అరుట్ల గ్రామ ఉప సర్పంచ్ పాండాల జంగయ్య,మండల అధ్యక్షులు గోవర్ధనా చారి,జనార్దన్ రెడ్డి,పాండు,పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కేసిఆర్ అమలు చేస్తున్న పథకాలు దేశానికే దిక్సూచి

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి(బంటి)

బొంగ్లూర్ చౌరాస్తాలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి(బంటి)

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలు దేశానికే దిక్సూచి అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి (బంటి) అన్నారు. ప్రగతి నివేదన పాదయాత్రలో భాగంగా 36వ రోజు ఆదివవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని బోంగ్లూర్ గ్రామంలో జరిగింది.గ్రామంలోని ప్రతి కాలనీ,ప్రతి గడప తిరిగి ప్రజల సమస్యలను తెసుకున్నారు. బోంగ్లూర్ గ్రామంలోని చౌరస్తాలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గత 8సంవత్సరాలుగా ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అదేవిదంగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు.బొంగ్లూర్ గేట్ నుండి పటేల్ గూడ గ్రామం వరకు బీటీ రోడ్డు కోసం రూ.1.75కోట్ల,అదేవిందంగా గ్రామంలోని అనేక అభివృద్ధి కార్యక్రమాలకు సుమారు రూ.4.32కోట్లను ఖర్చు చేరసినట్లు వివరించారు.గతంలో రైతులు పంట పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి రైతులు అప్పులపాలయ్యేవారని...ముఖ్యమంత్రి కేసిఆర్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి సీజన్‌కు ఏకరాకు రూ.5వేలు పంటపెట్టు బడి సహాయం ఇస్తున్నారన్నారు. రైతును రాజును చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కుతుం దన్నారు. గ్రామంలో ఖాళి స్థలం ఉండి ఇళ్లు కట్టుకునేవారికోసం రాష్ట్ర ప్రభుత్వ రూ.3లక్షలు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు.అర్హులైన వారు మీసేవాలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.దేశంలో ఏరాష్ట్రంలో అమలు చేయని పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నారు.రాబోయే రోజుల్లో తెలంగాణ పథకాలు దేశానికే దిక్సూచి కాబోతున్నాయన్నారు.ప్రగతి నివేదన పాదయాత్రలో బీఆర్ఎస్ పార్టీ ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షులు జంగయ్య,ఎంపిపి కృపేష్,మున్సిపల్ వైస్ చైర్మన్ కళమ్మ,ఏయంసి చైర్మన్ ఏర్పుల చంద్రయ్య,నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తిరుమల్ రెడ్డి,దర్శన్ గౌడ్,నర్సింహ్మ,రామారవు,ప్రభాకర్ పాల్గొన్నారు.

కరాటేలో మేడ్చల్ విద్యార్థుల ప్రతిభ

మేడ్చల్, ఫిబ్రవరి 26. ప్రభాతవార్త ః కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో మేడ్చల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చి పథకాలు సాధించారు. సిద్దిపేటలో ఆదివారం నిర్వహించిన బీఆర్ అంబేద్కర్ 2023 ఫస్ట్ నేషనల్ లెవల్ కరాటే చాంపియన్‌ఫిప్ పోటీల్లో మేడ్చల్ పట్టణానికి చెందిన యూనివర్సల్ 369 కరాటే విద్యార్థినీవిద్యార్థులు పాల్గొని విజేతలుగా గెలుపొందారు. అండర్ 10 విభాగంలో వినీషా, తన్విక, అక్షిత, అండర్ 12 విభాగంలో వరుణ్ తేజ్, తబ్రేజ్, అభిరామ్‌లు, చైతన్య, మణికృత్, అండర్ 14 విభాగంలో బిట్టు, షానా, అండర్ 16 విభాగంలో ఇన్నోక్షన్, అనిల్, జాహ్నవి, మున్నా కుమార్‌లు గోల్డ్ మెడల్ సాధించారు. అదే విదంగా అనుప్ రాజ్, మేఘన. సాయి జస్వంత్‌లు సిల్వర్ పథకాలను సాదించారు. విజేతలను యూనివర్సల్ 369 కరాటే ఫౌండర్ సాయికుమార్, కోచ్ అక్షయ్, మంజుశ్రీలు అభినందించారు.

చైర్మన్ చంద్రారెడ్డిని సన్మానిస్తున్న మత పెద్దలు

కురాన్ చదివిన చిన్నారులకు సర్టిఫికెట్ అందజేత

నాగారం ఫిబ్రవరి26,ప్రభాతవార్త : పవిత్రమైన కురాన్ పుస్తకాన్ని చిన్నారులు పట్టించడం సంతోషకరమని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని 17వ.వార్డు సత్యనారాయణ కాలనీలో మదర్స చైర్మన్ ఎండి. మస్రూర్ అలం సాహెబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహమ్మదీయ తజ్వీదులా కురాన్ కార్యక్రమానికి చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు.ముస్లిం మత పెద్దలు చైర్మన్ చంద్రారెడ్డికి నాయకులకు శాలువాతో ఘనంగా సన్మానించారు. కురాన్ చదువును ముగించిన సందర్భంగా జల్సా కార్యక్రమాన్ని సంతోషకరంగా జరుపుకున్నారు.అనంతరం పిల్లలకు చైర్మన్ చంద్రారెడ్డి కురాన్ పుస్తకంతో పాటు సర్టిఫికెట్లను అందజేశారు. వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్,కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, అన్నంరాజు శ్రీనివాస్,కో ఆప్షన్ సభ్యుడు ఆదం షఫిక్,ఖాజా, మొహమ్మద్ జలీల్,ముస్లిం మతపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

చైర్మన్ చంద్రారెడ్డి

వైద్య శిబిరంలో పరీక్షలు చేస్తున్న దృశ్యం

నాగారం ఫిబ్రవరి26,ప్రభాతవార్త : ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీ అసోసియేషన్ కార్యాలయంలో అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో అపోలో సంస్థ వారిచే ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి స్థానిక కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకటరెడ్డి హాజరైనారు.ఈ వైద్య శిబిరంలో బిపి,షుగర్, థైరాయిడ్,తదితర ఉచిత పరీక్షలు నిర్వహించారు. 14వ.వార్డు కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్,ఎ.ప్రేమ్ చందర్ రెడ్డి,అధ్యక్షుడు బి. శ్రీనివాస్ గౌడ్,ప్రధాన కార్యదర్శి,మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

ముఖద్వారా నిర్మాణ పనులకు భూమిపూజ

ముఖద్వారా పనులకు భూమిపూజ చేస్తున్న దృశ్యం

నాగారం ఫిబ్రవరి26,ప్రభాతవార్త : నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రశాంత్ న